www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 25, నవంబర్ 2025 పేజీలు:4



# ప్రజా జీవితంలో నిరంజన్‌రెడ్డి ఉండొద్దు



- 32మంది బీసీ బిడ్డలపై డబుల్ కేసులు పెట్టించిన దుర్మార్గుడు నిరంజన్‌రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వం నిరంజన్‌రెడ్డిపై ఎందుకు విచారణ చేపట్టడం లేదు
- నిరంజన్‌రెడ్డి అవినీతి, ధనదాహం, భూదాహానికి అడ్డూఅదుపే లేకుండా పోయింది
- నాపై పిచ్చి పిచ్చిగా మాట్లాడితే పుచ్చ లేచిపోతుంది
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాస్ మార్నింగ్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 24:

వనపర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన నిరంజన్ రెడ్డి ప్రజా జీవితంలో ఉండొద్దని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా ఆమె ఆది, సోమవారాల్లో పర్యటించి నేత కార్మికులు, సాగునీటి ప్రాజెక్టులు, దళితు లకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాగా సోమవారం వనపర్తిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మంత్రి నిరంజన్ రెడ్డిపై మిగతా 2లో..



# వనపర్తి ఎస్పీగా సునీత బాధ్యతలు స్వీకరణ



- పూల మొక్క అందజేసి స్వాగతం పలికిన డీఎస్పీ వెంకటేశ్వరరావు
- పోలీసుల గౌరవ వందనం అనంతరం ఎస్పీ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరణ

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 24:

వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా సునీత సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మధ్యా హ్నాం జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకున్న ఆమెకు డిఎస్పి వెంకటేశ్వ రరావు పూల మొక్క మిగతా 2లో..



# మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక చీరల పంపిణీ



- వనపర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే మేఘారెడ్డి
- ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా గోపాల్‌పేట, రేవల్లి మండలాల మహిళలకు చీరల పంపిణీ
- గ్రామాల అభివృద్ధియే ధ్యేయం
- చీకరుచెట్టు తండాలో నూతన పంచాయతీ భవనం ప్రారంభం

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 24:

ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. సోమవారం గోపాలపేట, రేవల్లి మండలాలకు సంబంధించి గోపా లపేట మండల కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులకు ఎమ్మెల్యే, కలెక్టర్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. మిగతా 2లో..





# ప్రజా జీవితంలో నిరంజన్‌రెడ్డి ఉండొద్దు

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నిరంజన్‌రెడ్డి ఆకృత్యాలు, అన్యాయాలు, అవినీతిని చూసి స్వర్గంలో ఉన్న తన మామ డాక్టర్ బాలకృష్ణయ్య క్షోభ పడుతు న్నారని ఆయన లాంటి వ్యక్తి ప్రజా జీవితంలో ఎప్పటికీ ఉండొద్దని అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని దేవు డి మాన్యాల కబ్జాకు హద్దు, అదుపు లేకుండా పాల్ప డ్డాడని విమర్శించారు. నిరంజన్‌రెడ్డి అవినీతి, నేరాలపై ఎవరిని కదిలించినా కన్నీళ్లు ఆగడం లేదని ఉద్యమ కారులు, తెలంగాణ వాదులపై అక్రమ కేసులు బనా యించారని, 32 మంది బీసీ బిడ్డలపై రెండు రెండు సార్లు కేసులు నమోదు చేసి ప్రజలను క్షోభకు గురి చేశారని ఆరోపించారు. నిరంజన్ రెడ్డి వల్ల వనపర్తిలో బిఆర్ఎస్ పార్టీ జన్మలో కూడా కోలుకోదని భవిష్యత్తు లో ఆయనను ఘోరమైన మెజారిటీతో ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు నిరంజన్‌రెడ్డిపై చేసిన ఆరోపణలు ఒక్కదానిపై కూడా ఎందుకు విచారణ జరిపించడం లేదని ప్రశ్నిం చారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య ఎలాంటి ఒప్పందం ఉందని అన్నారు. నిరంజన్ రెడ్డి, హరీష్ రావు మనిషి కావడం వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రజలను పీడించి రక్తం తాగి దేవుడి మాన్యాలను సైతం కబ్జా చేసిన వ్యక్తి అని దు య్యబట్టారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సైతం తగ లబెట్టిన ఆరోపణలు ఉన్నాయని వాటిపై కూడా విచార ణ చేయాలని సూచించారు. అవినీతి ఆరోపణలపై టీవీలు, పత్రికల్లో హాట్ న్యూస్ మాదిరిగా వచ్చినప్ప టికీ చర్యలు తీసుకోవడంలో ఆంతర్యం ఏమిటని ప్ర శ్నించారు. అవినీతిపరుడైన నిరంజన్ రెడ్డికి ఏ రాజకీ య పార్టీ కూడా సహకరించొద్దని అవినీతికి సహకరిస్తే భవిష్యత్తులో తెలంగాణ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. తనను నిరంజన్ రెడ్డి పుచ్చువంకాయ అని మాట్లాడుతున్నారని తన తండ్రి వయసు ఉండటంతోనే గౌరవంగా చెబుతున్నానని అడిగిన ప్రశ్నలకు సమా ధానం ఇవ్వకుండా ప్రతి విమర్శ చేస్తే పుచ్చలేసిపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.




# మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా చీరల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

శాసన సభ్యులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 9న మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ఫైల్ మీద చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు సారె పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. సిరిసిల్ల నేత కార్మికుల ద్వారా నేసిన చీరలను మహిళలకు పంపిణీ చేస్తుందని చెప్పార. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మహిళలకు నాణ్యమైన చీరలను అందజేస్తుందని చెప్పారు. ఈ చీరలను ప్రతి జిల్లా నుంచి మహిళా సమాఖ్య అధ్యక్షులు హైదరాబాదుకు వెళ్లి ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ఈ చీరలను రూపొందించడం కోసం 10,000 మంది నేతన్నలు శ్రమించారని కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లాలో మహిళా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరికి చీర ఇవ్వడం జరుగుతుందని, సంఘంలో లేని మహిళలను సైతం సంఘంలో చేర్చుకొని చీర ఇవ్వడం జరుగుతుంద న్నారు. అదేవిధంగా త్వరలోనే జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన మహిళా సమాఖ్య భవనం త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. అదేవిధంగా నారాయణపేట జిల్లాలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసిన విధంగానే పెబ్బేరులో సైతం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ఉమాదేవి, అదనపు డిఆర్‌డిఓ సుజాత, డిప్యూటీ కలెక్టర్ రంజిత్ రెడ్డి, మండల నాయకులు సత్య శిలా రెడ్డి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మండలాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం



తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలన్నింటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు.సోమవారం పెద్దమందడి మండలం చీకరుచెట్టు తండా గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయాలు ఏర్పాటు చేయడంతో గ్రామ పాలన నిరాటంకంగా కొనసాగుతుందని గ్రామాల అభివృద్ధి దేశాభివృద్ధి కి నాందిగా ఉంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గత పదేళ్ల BRS పాలనలో గ్రామాలు నిర్వీర్యం అయిపోయాయని ఆయన అన్నారు. నేడు ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామీణ అభివృద్ధి పనులు నిరాకంగా కొనసాగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, మాజీ జెడ్పీటిసి వెంకటస్వామి, రమేష్ గౌడ్, ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తి ఎస్పీగా సునీత బాధ్యతలు స్వీకరణ

(మొదటి పేజీ తరువాయి)

అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి తన చాంబర్ లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువగా ఉండేలా కృషి చేస్తానని చెప్పారు. నేరాల నియంత్రణకు సాంకేతిక ఆధారిత సమాచార వ్యవస్థలతో పోలీసు విభాగాన్ని బలోపేతం చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వీరారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐలు కృష్ణయ్య, రాంబాబు, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పల నాయుడు, శ్రీనివాస కుమార్ జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ల ఎస్ఐలు పాల్గొన్నారు.



# జగద్గురు కాశి పీఠాధిపతి డాక్టర్ చంద్రశేఖర్ వారిని స్వాగతిస్తున్న పట్టణ భక్తులు

**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 24.**

సదాశివ పేట పట్టణంలో శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసినహొ కాశిజగద్గురు డాక్టర్ చంద్రశేఖర్ శివాచార్య స్వామివారికి ఆంజనేయస్వామి ఆలయ నిర్వహకులు పట్టణ భక్తులు ఆయనను స్వాగతిస్తూ ఆలయం వరకు ఊరేగింపు డప్పు వాయిద్యాలు. భజన కీర్తనల ద్వారా ఆయనను స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్‌హొపాటిల్ . చౌకీమట్టం. అధ్యక్షులు చీలమల్లన్న. వీరాంజనేయ స్వామి ఆలయ అధ్యక్షులు



సిహెచ్ శ్రీనివాస్ గౌడ్.హొమాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్. చింత సాయినాథ్ పవన్ కుమార్ గౌడ్ .కొత్త గొల్ల సోము. గంధిక రాజు. శివ కోటి. ఆలయ కమిటీ నిర్వాహకులుతదితర భక్తులు పాల్గొన్నారు.



# నల్లగొండ జిల్లాలో సర్పంచ్ రిజర్వేషన్ కేటాయింపుల్లో రొటేషన్ విధానం వల్ల బీసీలు చాలా నష్టపోయారు

## స్థానిక సంస్థల కోసం తెచ్చిన జీవో 46 బీసీలకు గుదిబండలా మారింది:-బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్

**నల్గొండ నవంబర్24(ఫోకస్ న్యూస్)**

నల్గొండ జిల్లా మొత్తం 869 గ్రామపంచాయతీలు ఉండగా 2019లో బీసీలకు 164 రిజర్వ్ అయ్యాయని,ఇప్పుడు కేవలం బీసీలకు 140 మాత్రమే రిజర్వ్ అయి 24 తగ్గించారని ఇది చాలా బాధాకరమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ విచారం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. రిజర్వేషన్ల కేటాయింపుల్లో రొటేషన్ విధానం బీసీలు చాలా నష్టపోయారని స్థానిక సంస్థల కోసం రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన 46 జీవో బీసీలకు గుదిబండగా తయారైందని అన్నారు. బీసీలు సర్పంచులు,వార్డు మెంబర్లు కాకుండా ఈ అగ్రకుల పార్టీలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు

# చిరుమర్తి గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం

**మాడుగుల పల్లి నవంబర్ 24(ఫోకస్ న్యూస్)**

మాడుగుల పల్లి మండలం చిరుమర్తి ఆగా మోత్కూర్ పలు గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమని సంఘం అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిరుమర్తి గ్రామ కార్యదర్శి స్వామి, సంఘ బంధం అధ్యక్షురాలు కొండ సావిత్రమ్మ కోశాధికారి, ఉపాధ్యక్షురాలు గ్రామ ప్రజలు మహిళా మణులు పాల్గొన్నారు



# వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనాలని నర్సింలుకు ఆహ్వానం



**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 24.**

పట్టణంలోని హనుమాన్ నగర్లో శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనాలని ఆలయ నిర్వాహకులు సోమవారంజిల్లా వీరా సేవా లింగాయత్ సమాజం అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు నివాస గృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి విగ్రహ స్థాపన ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు పూజారి శివకోటి. కొత్త గొల్ల సోమశేఖర్. వీరేశం. నాగేష్. శేఖర్ .మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు చీరల పంపిణీ

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 24**



పెద్దవంగర మండల కేంద్రంలోని ఉప్పరగూడెం గ్రామం, మహిళలకు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో గ్రామ కార్యదర్శి హేమలత పలు గ్రామాలలో మహిళా సంఘ సభ్యులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సంఘంలో లేని మహిళలను సంఘంలో చేర్పించాలని కోరారు.

అనంతరం గ్రామంలో మహిళలు చీరలు కట్టుకొని రేవంత్ అన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సీఏలు రమా, మేనక, గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ముసుకు శోభన్, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ జనరల్ సెక్రెటరీ శ్రీరామ్ సాంబయ్య, నీలం విక్కీ, దుంపల రాము, వేముల యాకన్న, చిదిమిలా మల్లయ్య, మహిళా నాయకురాలు శ్రీదేవి, కవిత, అశ్విని, రమ,గ్రామ మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం ఇళ్లు ఆక్రమించిన వారిపై కేసు నమోదు

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 24**



అనుమతి లేకుండా డబుల్ బెడ్రూం ఇళ్లు ఆక్రమించిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి. ఉపేందర్ తెలిపారు. పట్టణంలోని గోపాలగిరి రోడ్డులో 280 ఇండ్లు ప్రభుత్వం నిర్మించగా సోమవారం సదరు ఇండ్లలోకి ఎలాంటి ప్రొసీడింగ్ పత్రాలు లేకుండా పలువురు అనుమతి లేకుండా ఇండ్లలోకి అక్రమంగా ప్రవేశించడంతో స్థానిక తహసిల్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కేసులు నమోదైన వారిలో సిపిఎం నాయకులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్, కొమ్మనబోయిన యాకయ్య, డొనుక దర్గయ్య, మార్క సాంబయ్య లు ఉన్నారని పేర్కొన్నారు. అనుమతి లేకుండా, ప్రొసీడింగ్ పత్రాలు లేకుండా ఎవరైనా అనధికారికంగా ఇండ్లలోకి చొరబడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై స్పష్టం చేశారు.





# శెట్టిపాలెం గ్రామంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం

వేములపల్లి నవంబర్ 24(ఫోకస్ న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సంఘబంధం అధికారుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్ రెడ్డి,సంఘ బంధం ఏపిఎం జానకి,సంఘ బంధం సిసి పిచ్చమ్మ,అధ్యక్షులు వినోద, షాహినా, నిర్మల, కవిత, అరుణ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు పళ్ళ వెంకన్న,మాజీ ఎంపీటీసీ పల్లా వీరయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుసిరెడ్డి వెంకటరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు పెద్దమాం చంటి,అశోక్,వెంకన్న,ఇమ్మానియేల్, మరియు సంఘ బంధం వివోఎస్ సోమమ్మ,రూప, ధనమ్మ, నాగమణి, స్వర్ణలత పాల్గొన్నారు.

# కన్నెకల్ గ్రామంలో ప్రభుత్వ చీరాల పంపిణి కార్యక్రమం

మాడుగులపల్లి నవంబర్24(ఫోకస్ న్యూస్ )



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి మహిలకు చీరల పంపిణి కార్యక్రమం మాడుగులపల్లి మండలం కన్నెకల్ గ్రామంలో మారేపల్లి లక్ష్మి మరియు కార్యదర్శి నాగమణి ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతికార్యాలయంలో మహిళలకు చీరల పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ బంధం కార్యదర్శి పూజిత, కోశాధికారి జయమ్మ,వివోఏ మీనా,సీసీ సైదులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మాజీ సర్పంచ్ వెంకన్న,వంగాల అనిల్ రెడ్డి,కటకంచెన్నయ్య,చలమంద,శంకర్,వెంకటేశ్వర్లు,వెంకన్న, ఖలీల,గోపాల్,నరేష్,సైదుల, లక్ష్మయ్య,సత్యనారాయణ రెడ్డి, పాతూరి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విద్యా రంగానికి ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత





**-ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

**-20 ఎకరాలలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణానికి భూమి పూజ.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యమిస్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మరికుంట మెడికల్ కాలేజీ సమీపంలో 20 ఎకరాలలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణ పనులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో నూతన ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదువుకున్న పాఠశాల, కళాశాలను రాష్ట్రానికే తలమానికంగా తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం రూ. 50 కోట్లతో నూతన భవనాలను నిర్మించేందుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు.

ప్రస్తుతం నిర్మించబోయే కొత్త ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణం వనపర్తిలో ఉన్న చారిత్రక రాజభవనం నిర్మాణ శైలిని పోలి ఉంటుందని అన్నారు.

రాబోయే సంవత్సర కాలంలో ఈ పాఠశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చే విధంగా పనులు ముమ్మరం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు సాయి చరణ్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# యూనిట్ మార్చ్‌కి రాయపర్తి వాసి ఎంపిక: పెండ్యాల గణేష్‌కు అరుదైన గౌరవం



**సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న దేశవ్యాప్త పరుగుకు జనగామ జిల్లా నుంచి ప్రాతినిధ్యం**

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్
రాయపర్తినవంబర్ 24

భారతదేశ తొలి ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'యూనిట్ మార్చ్ కార్యక్రమానికి జనగామ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తికి చెందిన యువకుడు పెండ్యాల గణేష్ ఎంపికయ్యారు దేశంలోని అతి కొద్ది మంది యువతకు లభించిన ఈ అరుదైన గౌరవంతో రాయపర్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ 'యూనిట్ మార్చ్' భారతదేశ ఐక్యత, సమగ్రత సందేశాన్ని దేశం నలుమూలలా చాటిచెప్పే లక్ష్యంతో చేపట్టిన సుదీర్ఘ పరుగు ఈ యూనిట్ మార్చ్ ఈ ఆదివారం హైదరాబాద్‌లోని బిజెపి స్టేట్ ఆఫీస్ నుండి వైభవంగా ప్రారంభమైంది హైదరాబాద్ నుండి మొదలై, నాగ్‌పూర్, బైతుల్, ఇండోర్ వంటి ప్రధాన నగరాల మీదుగా సాగుతుంది ఈ సుదీర్ఘ మార్చ్ చివరగా గుజరాత్‌లోని నర్మదా నది ఒడ్డున ఉన్న ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహం, స్టాట్యూ ఆఫ్ యూనిటీ (ఐక్యత విగ్రహం) వద్ద ముగుస్తుంది జనగామ జిల్లా నుండి ఈ జాతీయ స్థాయి కార్యక్రమంలో పాల్గొనడానికి గణేష్ ఎంపిక కావడం జిల్లాకే గర్వకారణమని పలువురు ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు కొనియాడారు. ఈ మార్చ్ ద్వారా సర్దార్ పటేల్ ఆశయాలను యువతకు చేరువ చేయడంలో గణేష్ క్రియాశీలక పాత్ర పోషించనున్నారు తనను ఎంపిక చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ అన్న గారికి. బిజెపి పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్. లేగ రామ్మోహన్ రెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి. భాగాల నవీన్ రెడ్డి గారికి. బిజెపి రాయపర్తి మండలం అధ్యక్షుడు నూనె అనిల్. గారికి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగందుల శ్రావణ్ గారికి అయిన కృతజ్ఞతలు తెలిపారు...

# ఏ పండుగ ఉందని బతుకమ్మ చీరలు పంపిణి



నేటి ఒక న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 24

వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు బీ ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు జి. అశోక్. ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి మహిళలకు ఊరిస్తూ ఊరిస్తూ నేడు గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికషన్ విడుదల చేసి ఓట్ల కోసం బతుకమ్మ చీరలు పంపిణి చేపట్టడం దిగజారుడు రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నదని పట్లూరు బీ ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు జి. అశోక్ తీవ్రంగా విమర్శించారు. ఇచ్చే చీరలన్న మొత్తం మహిళలకు ఇవ్వకుండా కేవలం డ్వాక్రా సంఘ సభ్యులకు మాత్రమే ఇస్తున్నారు. మిగతా మహిళల సంగతి ఏంటి. గత శాసనసభ ఎన్నికలలో 6 గ్యారంటీల పేరుతో ప్రజలకు ఆశ జూపి అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు కాలయాపన చేసి నేడు ఎన్నికల ముందు బతకమ్మ చీరాల పంపిణి చేపట్ట డం కేవలం ఎన్నికల కోసమే పంపిణి చేస్తున్నారు అని ప్రశ్నించారు. మహిళలకు ఇస్తానన్న నెలకు 2500/-, చదువుకుంటున్న విద్యార్థినిలకు స్కూటీ లు, వృద్దుల కు 4000/- పింఛను, వికలాంగులకు 6000/- పింఛన్,రైతులకు ఎకరాకు 15000/-, రెండు లక్ష్మల రుణ మాఫీ, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవేమి గుర్తుకు రాణి సంక్షేమ కార్యక్రమాలు స్థానిక సంవస్థల ఎన్నికల కోసం చీరల పంపిణి చెపట్టారని విమర్శిం చించారు. ఈ కార్యక్రమం లో పట్లూరు మాజి సర్పంచ్ ఇందిర అశోక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు %వీణ%. షఫీ గారు కొండయ్య వాండ్ల శ్రీను, పాల్గొన్నారు.